# కరెంట్ అఫైర్స్

## జాతీయం

**1.** వచ్చే విద్యా సంవత్సరం (2019-20) నుంచి సీబీఎస్ఈ పాఠశాలల బోధన ప్రణాళిక (కరిక్యులం)లో ఏ నూతన పాఠ్యాంశాన్ని (సబ్జెక్టు) చేర్చాలని సీబీఎస్ఈ పాలనా మండలి ఇటీవల నిర్ణయించింది?

ఎ) కృత్రిమ మేధ

బి) యోగ

సి) చిన్నారుల సంరక్షణ విద్య

1) ఎ మాత్రమే  2) ఎ, బి మాత్రమే  3) సి మాత్రమే  4) మూడు

**2.** 2019లో జరిగే ఎన్నికల్లో దేశంలోనే ఎత్తయిన ప్రాంతంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం 'హిక్కిమ్'. ఇది ఏ రాష్ట్రంలో ఉంది? (ఈ ప్రాంతం సముద్ర మట్టానికి 14,567 అడుగుల ఎత్తులో ఉంది.)

1) జమ్మూ కశ్మీర్  2) సిక్కిం

3) హిమాచల్ ప్రదేశ్  4) ఉత్తరాఖండ్

**3.** కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ పరిధిలోని పరిశ్రమ, అంతర్గత వ్యాపారాల అభివృద్ధి విభాగం దేశంలోని ఏ ప్రాంతంలో సాగవుతున్న కాఫీకి భౌగోళిక సూచీ (జీఐ) గుర్తింపునిచ్చింది?

1) విశాఖజిల్లాలోని అరకు లోయ

2) కర్ణాటకలోని కూర్గ్, చిక్ మగళూర్, బాబా బూదన్ గిరులు

3) కేరళలోని వాయనాడ్ ప్రాంతం

4) పైవన్నీ

**4.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) అజ్లాన్‌షా హాకీ టోర్నీ - 2019 ఫైనల్లో దక్షిణ కొరియా 4 - 2 తేడాతో (షూటౌట్‌లో) భారత్‌పై విజయం సాధించింది.

బి) ఈ టోర్నీని మలేషియాలోని ఇపోలో నిర్వహించారు.

సి) ఈ టోర్నీలో మలేషియా, కెనడాలు వరుసగా మూడు, నాలుగు స్థానాల్లో నిలిచాయి.

డి) భారత్ ఇప్పటికి అయిదుసార్లు అజ్లాన్‌షా హాకీ టోర్నీ విజేతగా నిలిచింది.

1) ఎ, బి మాత్రమే  2) ఎ, సి మాత్రమే  3) ఎ, సి, డి మాత్రమే  4) అన్నీ

**5.** ఆధార్-పాన్ కార్డుల అనుసంధానం గడువును కేంద్రం ఎప్పటి వరకు పొడిగించింది? (ఈ గడువును పెంచడం ఇది ఆరోసారి.)

1) 2019 సెప్టెంబరు 30  2) 2019 అక్టోబరు 31

3) 2019 నవంబరు 30  4) 2019 డిసెంబరు 31

**6.** నూతన అకౌంటింగ్ స్టాండర్డ్ 'ఐఎన్‌డీ ఏఎస్ 116' ఏ రోజు నుంచి అమల్లోకి వచ్చింది? (కంపెనీల్లో లీజులు, బ్యాలన్స్ షీట్ల వివరాల వెల్లడిలో పారదర్శకతను తీసుకువచ్చేందుకు ఇది ఉపయోగపడుతుంది.)

1) 2019 జనవరి 1  2) 2019 ఫిబ్రవరి 1

3) 2019 మార్చి 1  4) 2019 ఏప్రిల్ 1

**జవాబులు:** 1-4; 2-3; 3-4; 4-4; 5-1; 6-4

# అంతర్జాతీయం

**1.** ఆసియాలోనే ప్రఖ్యాతి గాంచిన లంగ్‌కావి ఇంటర్నేషనల్ మ్యారిటైమ్ అండ్ ఏరోస్పేస్ ఎగ్జిబిషన్ (LIMA)- 2019ని మార్చి 26 నుంచి 30 వరకు ఏ దేశంలో నిర్వహించారు? (పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన భారత్‌కు చెందిన రెండు తేజస్ యుద్ధ విమానాలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నాయి.)

1) మలేషియా 2) చైనా 3) ఇండోనేషియా 4) జపాన్

**2.** 2016లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రష్యాతో కలిసి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎలాంటి కుట్రలు చేయలేదని ఇటీవల ఏ కమిటీ తన నివేదికలో వెల్లడించింది?

1) రాబర్ట్ ముల్లర్ కమిటీ 2) జెర్రీ నైడర్ కమిటీ

3) విలియమ్ బార్ కమిటీ 4) డొనాల్డ్ మెక్‌గన్ కమిటీ

**3.** భారత్‌లోని ఏ రాష్ట్రాన్ని తమ భూభాగంలో చూపకుండా రూపొందించిన 30 వేల ప్రపంచ పటాలను (మ్యాప్‌లు) ఇటీవల చైనా ధ్వంసం చేసింది? (ఈ రాష్ట్రంతో పాటు తైవాన్ కూడా తమ భూభాగాలేనని చైనా వాదిస్తోంది. ఈ నేపథ్యంలో విదేశాలకు పంపాల్సిన 30 వేల మ్యాప్‌లను చైనా ధ్వంసం చేసింది.)

1) సిక్కిం 2) అరుణాచల్ ప్రదేశ్ 3) ఉత్తరాఖండ్ 4) హిమాచల్ ప్రదేశ్

**4.** ప్రపంచంలో తొలి ఉపగ్రహ విధ్వంసక పరీక్షలను అమెరికా ఏ సంవత్సరంలో నిర్వహించింది?

1) 1959 2) 1969 3) 1979 4) 1989

**5.** ప్రపంచంలోనే మొదటిసారిగా హెచ్ఐవీ బాధితురాలి మూత్రపిండాన్ని మరో రోగికి విజయవంతంగా అమర్చిన ఘటన ఇటీవల ఏ దేశంలో చోటు చేసుకుంది?

1) సౌదీ అరేబియా 2) ఫ్రాన్స్ 3) అమెరికా 4) చైనా

**6.** 5జీ కవరేజీ, బ్రాడ్‌బ్యాండ్ గిగాబిట్ నెట్‌వర్క్‌లు రెండింటినీ ఉపయోగిస్తున్న మొదటి నగరం?

1) మెల్‌బోర్న్, ఆస్ట్రేలియా 2) జోహన్నెస్ బర్గ్, దక్షిణాఫ్రికా

3) షాంఘై, చైనా 4) న్యూయార్క్, అమెరికా

**7.** భారతీయ వర్సిటీలు జారీ చేసే డిగ్రీ పట్టాలను ఇక నుంచి తమ దేశంలో గుర్తిస్తామని, తమ దేశంలోని స్థానిక డిగ్రీలతో వాటికి సమాన గుర్తింపు ఇస్తామని ఇటీవల ఏ దేశం ప్రకటించింది?

1) పాకిస్థాన్ 2) సౌదీ అరేబియా 3) చైనా 4) యూఏఈ

**జవాబులు:** 1-1; 2-1; 3-2; 4-1; 5-3; 6-3; 7-4.

# రాష్ట్రీయం

**1.** కింది అంశాల్లో సరైనవి ఏవి?

ఎ) ఆంధ్రప్రదేశ్‌లోని 25 పార్లమెంటు నియోజకవర్గాల్లో విశాఖపట్నంలో అత్యధికంగా 18,25,769 మంది, అత్యల్పంగా అమలాపురంలో 13,49,944 మంది ఓటర్లు ఉన్నారు.

బి) తెలంగాణలోని 17 పార్లమెంటు నియోజకవర్గాల్లో అత్యధికంగా మల్కాజ్‌గిరిలో 31,49,710 మంది ఓటర్లు ఉండగా, అత్యల్పంగా మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలో 14,23,351 మంది ఓటర్లున్నారు.

సి) ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో గాజువాకలో అత్యధికంగా 3,09,326 మంది, అత్యల్పంగా పెడనలో 1,66,177 మంది ఓటర్లున్నారు.

డి) తెలంగాణలోని మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో అత్యధికంగా 6,17,169 మంది ఓటర్లు శేరిలింగంపల్లిలో ఉండగా, అత్యల్పంగా భద్రాచలంలో 1,45,509 మంది ఉన్నారు.

1) ఎ, బి మాత్రమే 2) ఎ, బి, సి మాత్రమే 3) బి, సి, డి మాత్రమే 4) అన్నీ

**2.** ఎవరెస్ట్ శిఖరాన్ని అతిచిన్న వయసులోనే అధిరోహించి రికార్డు సృష్టించిన తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యార్థిని మాలావత్ పూర్ణ ఇటీవల ఏ దేశంలోని ఎత్తైన కార్టెంజ్ పిరమిడ్‌ను అధిరోహించి వార్తల్లో నిలిచింది? (ప్రపంచంలోని ఏడు ఖండాల్లో ఏడు ఎత్తైన పర్వత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యంతో ఉన్న పూర్ణ కార్టెంజ్ పిరమిడ్ అధిరోహించటంతో అయిదు పర్వతాలను అధిరోహించినట్లయ్యింది.)

1) ఇండోనేషియా 2) దక్షిణాఫ్రికా 3) టాంజానియా 4) రష్యా

**3.** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ప్రత్యేక ఎన్నికల వ్యయ పరిశీలకుడిగా కేంద్ర ఎన్నికల సంఘం ఎవరిని నియమించింది?

1) డి.డి.గోయల్ 2) గోపాల్ ముఖర్జీ 3) కె.కె.శర్మ 4) మృణాల్ కాంతిదాస్

**4.** తెలుగు రాష్ట్రాల పరిధిలోని ఏ రైల్వేస్టేషన్లను పర్యావరణ హితంగా, మరింత ఆకర్షణీయంగా అభివృద్ధి చేయాలని రైల్వేశాఖ సంకల్పించింది? (భారతీయ రైల్వే మొత్తంలో 36 స్టేషన్లను ఎకోస్మార్ట్ స్టేషన్లుగా అభివృద్ధి చేయాలని, 2019 సెప్టెంబరు నాటికి వీటికి పర్యావరణ పచ్చదనపు ప్రమాణాలతో 'ఐఎస్ఓ-14001' సర్టిఫికెట్ సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది.)

ఎ) సికింద్రాబాద్ బి) కాచిగూడ

సి) విజయవాడ డి) విశాఖపట్నం

1) ఎ, సి మాత్రమే 2) బి, డి మాత్రమే

3) ఎ, బి, సి మాత్రమే 4) అన్నీ

**5.** 'అన్నదాత సుఖీభవ' పథకం రెండో దశ చెల్లింపులో భాగంగా ఏపీ ప్రభుత్వం ఏ రోజున రూ.1349.81 కోట్లు విడుదల చేసింది? (లబ్ధిదారుల ఒక్కొక్కరి ఖాతాలో రూ.3 వేల చొప్పున జమ చేసింది.)

1) 2019 ఏప్రిల్ 1 2) 2019 ఏప్రిల్ 2

3) 2019 ఏప్రిల్ 3 4) 2019 ఏప్రిల్ 4

**జవాబులు:** 1-4; 2-1; 3-2; 4-3; 5-3.

## ఇతరాలు

**1.** ప్రముఖ నటుడు మహేష్‌బాబు మైనపు విగ్రహాన్ని ప్రపంచ ప్రఖ్యాత మేడమ్ టుస్సాడ్స్ సంస్థ ఏ నగరంలోని తమ మ్యూజియంలో ఏర్పాటు చేసేందుకు ఇటీవల సిద్ధం చేసింది?

1) లండన్ 2) సింగపూర్ 3) దిల్లీ 4) బెర్లిన్

**2.** అత్యంత శక్తిమంతమైన ఎన్ని షినూక్ హెవీలిఫ్ట్ హెలికాప్టర్లు ఇటీవల భారత వాయుసేన (ఐఏఎఫ్)లో చేరాయి? (మొత్తం 15 షినూక్‌ల కోసం 2015 సెప్టెంబరులో అమెరికా సంస్థ బోయింగ్‌కు ఆర్డర్ ఇచ్చారు. తొలి బ్యాచ్‌లో భాగంగా వీటిని చండీగఢ్ వైమానిక స్థావరంలో జరిగిన కార్యక్రమంలో వాయుసేనలోకి ప్రవేశపెట్టారు.)

1) 2 2) 4 3) 6 4) 8

**3.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) దిల్లీలోని నేషనల్ గాంధీ మ్యూజియంలో దశాబ్దాలుగా భద్రపరిచిన జాతిపిత మహాత్మా గాంధీ హెల్త్ ఫైళ్లను 'గాంధీ అండ్ హెల్త్ ఎట్ 150' పేరుతో భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) ఇటీవల పుస్తక రూపంలో ప్రచురించింది.

బి) ఈ పుస్తకాన్ని 2019 మార్చి 25న ధర్మశాలలో బౌద్ధమత గురువు దలైలామా ఆవిష్కరించారు.

సి) ఈ పుస్తకంలోని వివరాల ప్రకారం 1925, 1936, 1944లలో మూడు పర్యాయాలు బాపూజీ మలేరియా బారిన పడ్డారు.

డి) 1927 నుంచి గాంధీ హైబీపీతో బాధపడ్డారు. 1940 ఫిబ్రవరి 19న అత్యధికంగా 220/110గా నమోదైంది.

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే

3) ఎ, బి, సి మాత్రమే 4) అన్నీ

**4.** ఇటీవల 'ఇదాయ్' తుపానుకు తీవ్రంగా దెబ్బతిన్న మొజాంబిక్‌లో భారత నౌకా దళానికి చెందిన ఏ నౌక తన సేవలను అందించింది?

1) ఐఎన్ఎస్ సుజాత
2) ఐసీజీఎస్ సారథి
3) ఐఎన్ఎస్ శర్దూల్
4) మూడు

**5.** ఏ రాష్ట్రంలోని మావ్మ్లుహ్ గుహలో వాతావరణ మార్పులకు సంబంధించిన అనేక రహస్యాలు నిక్షిప్తమై ఉన్నట్లు ఇటీవల అమెరికాలోని వాండెర్‌బిల్ట్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల పరిశోధనలో వెల్లడైంది?

1) మేఘాలయ
2) నాగాలాండ్
3) మిజోరం
4) అసోం

**6.** భారతదేశంలో తొలిసారిగా క్వాడ్రి సైకిల్‌ను ఇటీవల ఏ సంస్థ 'క్యూట్' పేరిట విడుదల చేసింది?

1) హీరో మోటోకార్ప్
2) మారుతి సుజుకి
3) బజాజ్ ఆటో
4) హోండా ఇండియా

**జవాబులు:** 1-2; 2-2; 3-4; 4-4; 5-1; 6-3.

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**